బిజినెస్

ఇంటర్నెట్ భద్రతపై గూగుల్ ప్రచారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: ఆన్‌లైన్ భద్రత గురించి అవగాహనను పెంచే కార్యక్రమానికి గూగుల్ శ్రీకారం చుట్టింది. కేంద్ర వినియోగదారుల సంబంధాల మంత్రిత్వ శాఖ భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా 'డిజిటల్లీ సేఫ్ కన్యూమర్' క్యాంపెయిన్‌ను చేస్తోంది. ఏడాదిపాటు జరిగే ఈ ప్రచార కార్యక్రమంతో ఇంటర్నెట్ భద్రతపై అవగాహనను పెంపొందించనున్నారు. ఈ మేరకు గూగుల్ ఇండియా అధిపతి (పబ్లిక్ పాలసీ) చేతన్ కృష్ణస్వామి ఓ ప్రకటనలో శనివారం తెలిపారు. కాగా, ఇంటర్నెట్ దుర్వినియోగం నేపథ్యంలో ప్రభుత్వ సహకారంతో గూగుల్ ఈ ప్రచారానికి తెరతీసింది.

వాడియాకు వ్యతిరేకంగా ఓటింగ్

ముంబయి, డిసెంబర్ 24: టాటా కెమికల్స్ భాగస్వాములో మెజారిటీ భాగస్వాములు సంస్థ స్వతంత్ర డైరెక్టర్ నస్లి వాడియా తొలగింపునకే మద్దతు పలికారు. శుక్రవారం నిర్వహించిన ఇజిఎమ్‌లో వాడియా తొలగింపును ప్రతిపాదించిన టాటా సన్స్‌కు అనుకూలంగా 75.67 శాతం ఓట్లు నమోదయ్యాయి. ఈ మేరకు శనివారం టాటా కెమికల్స్ తెలియజేసింది. మొత్తం 25.48 కోట్ల షేర్లలో 14.91 కోట్ల షేర్ల ప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇందులో 11.28 కోట్ల షేర్లు టాటా కెమికల్స్‌కు మద్దతుగా, 3.62 కోట్ల షేర్లు వాడియాకు మద్దతుగా నిలిచాయి.

రూ. లక్ష కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపన

ముంబయిలో ఒకేరోజు ప్రారంభించిన ప్రధాని

ముంబయి, డిసెంబర్ 24: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం పలు కీలక మౌలికరంగ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఇందులో దేశంలోనే అతి పొడవైన సముద్ర వంతెనతోపాటు, నగరంలోని రెండు మెట్రో లైన్లూ ఉన్నాయి. ఈ మొత్తం ప్రాజెక్టుల విలువ 1.06 లక్షల కోట్ల రూపాయల పైమాటే. ఒకేరోజు ఒకే నగరానికి సంబంధించి ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందని, ముంబయి నగర చరిత్రలో దీన్ని ఓ మైలురాయిగా పేర్కొన్నారు మోదీ. సబర్బన్ బాంద్రా-కుర్లాలోని ఎమ్ ఎమ్‌ఆర్‌డిఎ మైదానం వద్ద జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల అమలు ఇప్పటికే ఆలస్యమైందన్నారు. మౌలిక రంగం ప్రగతి పథంలో నడిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమన్న మోదీ.. తమ ప్రభుత్వం మౌలిక రంగాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని చెప్పారు. పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని మదుపరులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని హామీనిచ్చారు.

కౌన్ బనేగా కరోడ్‌పతి

- డిజిటల్ లావాదేవీలకు కేంద్రం ప్రోత్సాహకాలు
- లక్కీ గ్రాహక్ యోజన, డిజి-ధన్ వ్యాపారి యోజన పథకాలు
- నేడు కేంద్ర మంత్రుల చేతులమీదుగా ప్రారంభం
- కోటి రూపాయల వరకు గెలుచుకునే అవకాశం
- వినియోగదారులకు, వ్యాపారులకూ బహుమతులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: కానుకలందించే క్రిస్మస్ తాతగా ఈ క్రిస్మస్‌కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అవతరించారు. పాత పెద్ద నోట్ల రద్దు నేపథ్యంలో డిజిటల్ చెల్లింపులను మోదీ సర్కారు ప్రోత్సహిస్తున్నది తెలిసిందే. ఈ క్రమంలోనే డిజిటల్ పేమెంట్లకు ఊతమిస్తూ వినియోగదారులు, వ్యాపారుల కోసం రెండు సరికొత్త పథకాలను ఈ క్రిస్మస్ రోజునే ప్రారంభిస్తోంది కేంద్రం. లక్కీ గ్రాహక్ యోజన, డిజి-ధన్ వ్యాపారి యోజన పథకాలను ఆదివారం ప్రభుత్వం పరిచయం చేస్తోంది.

కేంద్ర మంత్రులు అరుణ్ జైట్లీ, రవిశంకర్ ప్రసాద్‌ల చేతులమీదుగా మొదలయ్యే ఈ పథకాలు 100 రోజులు అమల్లో ఉంటాయి. ఈ వ్యవధిలో డిజిటల్ పేమెంట్స్ చేసే వినియోగదారులకు, వాటిని అనుమతించే వ్యాపారులకు నగదు బహుమతులు అందనున్నాయి. లక్కీ గ్రాహక్ యోజన కింద ఈ 100 రోజుల్లో రోజుకు 15 వేల మంది వినియోగదారులను లక్కీ డ్రాల ద్వారా ఎంపికచేసి ఒక్కొక్కరికి 1,000 రూపాయలను అందిస్తారు.

అలాగే వారానికోసారి జరిగే డ్రాలో ఏడుగురు విజేతలకు గరిష్ఠంగా లక్ష రూపాయలను అందించనున్నారు. ఇక డిజి-ధన్ వ్యాపారి యోజన పథకం కింద వారానికి 7వేల మంది వ్యాపారులకు బహుమతులు అందుతాయి. గరిష్ఠంగా ఒక్కొక్కరు 50,000 రూపాయల వరకు పొందే

వీలుంది. ఇవేగాక మెగా బహుమతుల కింద కోటి రూపాయలు, 50 లక్షల రూపాయలు, 25 లక్షల రూపాయల బహుమతులూ ఉన్నాయి. పాత పెద్ద నోట్ల రద్దు అయిన నవంబర్ 8 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 13 మధ్య డిజిటల్ లావాదేవీలు జరిపిన వినియోగదారుల నుంచి విజేతలను ఎంపిక చేస్తారు. వారికే ఏప్రిల్ 14న ఈ మెగా బహుమతులు అందుతాయి. వ్యాపారులకూ 50 లక్షల రూపాయలు, 25 లక్షల రూపాయలు, 5 లక్షల రూపాయల మెగా బహుమతులను ఇవ్వనున్నారు. కాగా, 50 రూపాయల నుంచి 3,000 రూపాయల మధ్య జరిగిన డిజిటల్ పేమెంట్లకే ఈ పథకాలు వర్తిస్తాయి.

ఈ రెండు పథకాల కోసం 340 కోట్ల రూపాయలను కేంద్రం వెచ్చిస్తోంది. నల్లధనం, నకిలీ కరెన్సీల నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం పాత పెద్ద నోట్లను రద్దు చేసినది తెలిసిందే. గత నెల నవంబర్ 8వ తేదీ రాత్రి 500, 1,000 రూపాయల నోట్ల చలామణిని నిలిపివేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. వీటి స్థానంలో కొత్త 500, 2,000 రూపాయల నోట్లను పరిచయం చేస్తున్నట్లు తెలపగా, రద్దయిన నోట్లను ఈ నెల 30 వరకు బ్యాంకులు, పోస్టాఫీసుల్లో డిపాజిట్ చేసుకుని, వాటికి సమాన విలువైన కొత్త నోట్లను పొందవచ్చనీ చెప్పారు.

అయితే డిమాండ్‌కు తగ్గ కొత్త నోట్లు చలామణిలోకి రాకపోవడం, 2 వేల రూపాయల నోట్లు మాత్రమే లభించడంతో చిల్లర సమస్యలు తలెత్తాయి. నగదు లావాదేవీలు నిలిచి వ్యాపారం స్తంభించిపోయింది. దీంతో డిజిటల్ పేమెంట్ల వైపు నడవాలంటూ కేంద్ర ప్రభుత్వం ప్రచారం మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే తాజా ఈ రెండు పథకాలను ప్రారంభించింది.

వినియోగదారులు నష్టపోతున్నారు

డిజిటల్ లావాదేవీలపై మాజీ మంత్రి శశిధర్‌రెడ్డి ధ్వజం

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 24: నగదు రహిత ఆర్థిక లావాదేవీల ముసుగులో పెట్రోలు బంకుల్లో వినియోగదారులు ఇచ్చే కార్డులను స్వైప్ చేయడం వల్ల అదనంగా రుసుమును మొబైల్ ఇ-వాలెట్‌లు, పిఒఎస్ యూనిట్లు వసూలు చేస్తున్నాయని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి శశిధర్‌రెడ్డి శనివారం అన్నారు. దీనివల్ల వినియోగదారులపై భారం పడుతోందన్నారు. ఈ విషయమై కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన లేఖ రాశారు.

ఒక ప్రొఫెసర్ ఢిల్లీలో పెట్రోలు పోయించుకుని కార్డు ఇచ్చి స్వైప్ చేస్తే వెయ్యి రూపాయలకు, 1020 రూపాయలను డెబిట్ చేశారన్నారు. హైదరాబాద్‌లో మరో వినియోగదారుడు 2 వందల రూపాయల పెట్రోలును కొనుగోలు చేస్తే, 215 రూపాయలను డెబిట్ చేశారన్నారు.

ఈ తరహా దోపిడీని అరికట్టేందుకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ వెంటనే రంగంలోకి దిగాలన్నారు. నగదు రహిత ఆర్థిక లావాదేవీలకు ఇచ్చే ప్రోత్సాహం ఇదేనా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆర్థిక భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

'వ్యాట్‌కు..జిఎస్‌టికి పెద్దగా తేడాలేదు'

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, డిసెంబర్ 24: విలువ ఆధారిత పన్ను (వ్యాట్)కు, వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి)కు మధ్య పెద్దగా తేడా లేదని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్ అధ్యక్షుడు డాక్టర్ ఎంవికె మూర్తి అన్నారు. హైదరాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో సెంట్రల్ ఎక్సైజ్, సెంట్రల్ సేల్స్ టాక్స్, వ్యాట్‌తోపాటు రాష్ట్ర పరిధిలో అనేక పన్నులు ఉండేవన్నారు. వీటన్నింటినీ జిఎస్‌టి పరిధిలోకి తీసుకువచ్చారన్నారు. ఒకే దేశం ఒకే పన్ను విధానం అమల్లోకి వస్తోందన్నారు. జిఎస్‌టిలో కూడా క్లాసిఫికేషన్స్ ఉండబోతున్నాయని, జిఎస్‌టి విధానంలో నాలుగు రకాల టాక్స్‌లు అమల్లోకి రానున్నాయన్నారు.

ఎఫ్ఎమ్‌సిజి పరిశ్రమ కుదేలు

- పాత పెద్ద నోట్ల రద్దుతో రూ. 3,840 కోట్ల మేర తగ్గిన అమ్మకాలు
- సరకు నిల్వలను తగ్గించుకున్న వ్యాపారులు
- గృహస్తుల తప్పనిసరి పొదుపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: పాత పెద్ద నోట్ల రద్దు నిర్ణయం వ్యాపార, పారిశ్రామిక రంగాలను ఏ స్థాయిలో దెబ్బతీసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా ఎఫ్ఎమ్‌సిజి పరిశ్రమను ఇది తీవ్రంగా కుదిపేసింది. మార్కెటింగ్ పరిశోధనా సంస్థ నీల్సన్ గణాంకాల ప్రకారం అక్టోబర్‌తో పోల్చితే గత నెల నవంబర్‌లో ఎఫ్ఎమ్‌సిజి విక్రయాలు 1-1.5 శాతం పడిపోయాయి. దీని విలువ 3,840 కోట్ల రూపాయలు కావడం గమనార్హం. అయితే 2.56 లక్షల కోట్ల రూపాయల విలువైన భారతీయ ఎఫ్ఎమ్‌సిజి పరిశ్రమకు మున్ముందు మరిన్ని కష్టాలు తప్పేలా లేవు. పెద్ద నోట్ల రద్దుతో వ్యాపారులు సరకు నిల్వలను తగ్గించుకోవడమే దీనికి కారణం. డిజిటల్ పేమెంట్లు పూర్తిస్థాయిలో విస్తరించకపోవడంతో నగదు లావాదేవీలపైనే ఆధారపడ్డ ఎందరో వ్యాపారులు ఇప్పుడు దుకాణాల్లో ఆయా సరకులను నిల్వ చేసుకోవడం తగ్గించారు. అమ్మకాలు లేకపోవడంతో సరకు కొనుగోళ్లనూ తక్కువ చేసుకున్నారు వ్యాపారులు. ఈ ప్రభావం మొత్తం ఎఫ్ఎమ్‌సిజి పరిశ్రమ ఉత్పాదక సామర్థ్యంపై పడుతోంది. అక్టోబర్‌తో పోల్చితే నవంబర్‌లో రిటైల్ షాపుల కొనుగోళ్లు 6.4 శాతం తగ్గాయి. ముఖ్యంగా సబ్బులు, టూత్‌పేస్టులు, షాంపూల వంటి పర్సనల్ కేర్ ఉత్పత్తుల కొనుగోళ్లు క్షీణించాయి. ఇక గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణ ప్రాంతాల్లోనే కొనుగోళ్లు తగ్గుముఖం పట్టినట్లు తాజా సర్వేలో తేలింది. ఇది కూడా ఎఫ్ఎమ్‌సిజి పరిశ్రమకు ప్రతికూల పరిస్థితులను తెచ్చిపెడుతోంది. గ్రామాల్లో అరువుపై విక్రయాలు, రద్దయిన నోట్ల స్వీకరణ జరగడంతో అక్కడ పరిస్థితి కొంత మెరుగ్గా ఉందని, పట్టణాల్లో అలాంటివి లేకపోవడంతో అమ్మకాలు అంతంతమాత్రంగా ఉన్నాయని నీల్సన్ సర్వే పేర్కొంది. ఇక గృహస్తులు సైతం తమ నెలసరి ఖర్చులను 50 శాతం మేర తగ్గించుకున్నారని, పిండి, బియ్యం, పప్పులు, చక్కెర వంటి నిత్యవసరాలతో పోల్చితే బిస్కట్లు, సాల్టీ స్నాక్స్ వంటి వినియోగాన్ని తగ్గించారని చెప్పింది. మొత్తానికి పాత పెద్ద నోట్ల రద్దు నిర్ణయంతో ఎఫ్ఎమ్‌సిజి పరిశ్రమ కుదేలైంది.

తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు
హైదరాబాద్ వద్దగల న్యాయవిచారణ యొక్క ఉన్నత న్యాయస్థానం
(ప్రారంభిక న్యాయస్థాన పరిధి)
కంపెనీ అప్లికేషన్ నెం.1620 ఆఫ్ 2016
1956, కంపెనీల చట్టం విషయంలో (1 ఆఫ్ 1956)
మరియు
1956, కంపెనీల చట్టంలోని అధికరణలు 391 నుంచి 394 మరియు ఇతర వర్తించు ప్రొవిజన్లు మరియు 2013 కంపెనీల చట్టం విషయంలో
మరియు
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ విషయంలో
(ట్రాన్సఫరీ/డీమెర్జ్‌డ్ కంపెనీ)
మరియు
గాయ త్రి ఇన్‌ఫ్రా వెంచర్స్ లిమిటెడ్ విషయంలో
(ట్రాన్స్‌ఫరర్ కంపెనీ)
మరియు
గాయత్రి డొమిసిల్ ప్రైవేట్ లిమిటెడ్
(రిజల్టింగ్ కంపెనీ)
మరియు
వారియొక్క సంబంధిత షేరు హోల్డర్ల విషయంలో.

మెస్సర్స్ గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్
1956, కంపెనీల చట్టంలోని ప్రొవిజన్ల కింద స్థాపించబడిన కంపెనీ, దానియొక్క నమోదిత కార్యాలయం టిఎస్ఆర్ టవర్స్, బి-1 6-3-1090, రాజ్‌భవన్‌రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ తెలంగాణ-500082, ఇండియా వద్ద కలిగియున్నది. దానియొక్క **కంపెనీ సెక్రటరీ శ్రీమతి ఐ.వి.లక్ష్మి గారిచే సంప్రదించబడింది.**

...దరఖాస్తుదారు/డీమెర్జ్‌డ్/ట్రాన్స్‌ఫరీ కంపెనీ

కంపెనీ దరఖాస్తుదారు కాంపొజిట్ పథకం ఏర్పాటుకు
పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ ప్రకటన

కంపెనీ సభ్యులందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సర్క్యులర్ బేరింగ్ నెం.CIR/CFD/CMD/16/2015 తేది: 30 నవంబర్, 2015 [(ఎరస్టవైల్ సర్క్యులర్స్ బేరింగ్ నెంబర్లు- CIR/CFD/DIL/5/2013 తేది: 4 ఫిబ్రవరి , 2013 మరియు CIR/CFD/DIL/8/2013 తేది: 21 మే, 2013) సెబి సర్క్యులర్లు)] సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (''సెబి'') మరియు సెబి LODR రెగ్యులేషన్స్ (ఎరస్టవైల్ క్లాజు 35 బి ఆఫ్ లిస్టింగ్ ఎగ్రిమెంట్)లోని 44వ రెగ్యులేషన్ మరియు 2014, రెడ్‌విత్ కంపెనీలు (నిర్వహణ మరియు పరిపాలన) రూల్సు (''రూల్సు'') అమలులోవున్న సమయానుకూలం ఏదైనా స్టాట్యూటరీ సవరణ లేదా రీ-ఎనాక్ట్‌మెంట్ కలుపుకుని 2013, కంపెనీల చట్టం అధికరణ 110 మరియు ఏవైనా ఇతర వర్తించు ప్రొవిజన్లను పురస్కరించుకుని గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (''డీమెర్జ్‌డ్ కంపెనీ'' లేదా ట్రాన్స్‌ఫరీ కంపెనీ'' లేదా ''కంపెనీ దరఖాస్తుదారు'') మరియు గాయత్రి ఇన్‌ఫ్రా వెంచర్స్ లిమిటెడ్ (''ట్రాన్స్‌ఫరర్ కంపెనీ'') మరియు గాయత్రి డొమిసిల్ ప్రైవేట్ లిమిటెడ్ (''రిజల్టింగ్ కంపెనీ'') మరియు వారియొక్క సంబంధిత షేరు హోల్డర్ల కాంపోజిట్ పథకం ఏర్పాటు కొరకు పోస్టల్ బ్యాలెట్ మరియు ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా షేరు హోల్డర్లు ఆమోదాన్ని పొందుట కొరకు పోస్టల్ బ్యాలెట్ ఫారం మరియు ఇ-ఓటింగ్ విధానాన్ని (పెయిర్) నిష్పక్షపాతమైన (ట్రాన్స్‌ఫరెంట్) పారదర్శక పద్ధతిలో నిర్వహించుట కొరకు పరిశీలకుడు (స్క్రూటనైజర్)గా మిస్టర్ వై.కోటేశ్వరరావు, ప్రాక్టిజింగ్ కంపెనీ సెక్రటరీ (మెంబర్‌షిప్ నెం.3785)గారిని కంపెనీ దరఖాస్తుదారు నియమించినారు. పోస్టల్ బ్యాలెట్ ఫారాని పూరించి షేరుహోల్డర్లు వారియొక్క ఓటు వేసి స్వంత చిరునామా గల బిజినెస్ రిప్లైకవరులో 21 జనవరి, 2017న సా.గం.5.00లకు లేదా ముందుగా పరిశీలకునికి చేరవలెను. ఈ తేదీ తరువాత అందిన అన్ని పోస్టల్ బ్యాలెట్ ఫారంలు అటువంటి షేరు హోల్డర్ల నుండి రిప్లై అందనట్లుగా నిర్దిష్టముగా భావించబడును (పరిగణించబడును).

ఎలక్ట్రానికలీ వారియొక్క ఓటు వేయుటకు వారికి సదుపాయమునకు సభ్యులకు ఎంపికగా ఇ-ఓటింగ్ ఏర్పాటు చేయుటకు కంపెనీ దరఖాస్తుదారు కార్వీ సేవలు వినియోగించుకొనును. ఈక్విటీ షేరుహోల్డర్లు ఎలక్ట్రానికలీ వారియొక్క ఓటు వినియోగించుకొను అభిమతమున్నచో www.gayatri.co.in అను కంపెనీ దరఖాస్తుదారు వెబ్‌సైట్లపైన మరియు https://evoting.karvy.com గా కార్వీ వెబ్‌సైట్‌పైన కూడా లభించినవిధంగా ఇన్‌స్ట్రక్షన్లు చదువుకోవలసినదిగా కోరడమైనది. https://evoting.karvy.com గా కార్వీ వెబ్‌సైట్ వద్ద కూడా సమావేశపు నోటీసును ఇ-ఓటింగ్ విధానం మరియు పద్ధతి గూర్చి వివరములు కూడా లభించును. ఇ-ఓటింగ్ ప్రారంభ సమయం డిసెంబర్ 23, 2016న (.గం.9.00లకు) మరియు 21 జనవరి, 2017న ముగియును సా.గం.5.00లకు) కార్వీచే ఇ-ఓటింగ్ మోడ్యూల్ పనిచేయకపోయినచో ఇ-ఓటింగ్ ఆమోదించబడదు.

అర్హతగల షేరు హోల్డర్లందరికీ పంపించిన పోస్టల్ బ్యాలెట్ ఫారంపై ముద్రించిన కడు జాగరూకతతో సూచనలు ద్వారా పరిశీలించుకోవాలని షేరు హోల్డర్లు ఎవరైతే పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారియొక్క ఓటు వినియోగించుకోవాలని అనుకున్నవారిని కోరడమైనది. ఈక్విటీ షేరు హోల్డర్లు ఎవరైతే పోస్టల్ బ్యాలెట్ ఫారం అందలేదో వారలు కంపెనీ దరఖాస్తుదారుకు దరఖాస్తు చేసుకోవచ్చు మరియు డూప్లికేట్ పొందండి. ముందు చెప్పబడిన విషయాల కొరకు ఈక్విటీ షేరు హోల్డర్లు శ్రీమతి ఐ.వి.లక్ష్మి (కంపెనీ సెక్రటరీ మరియు కంప్లైన్స్ ఆఫీసర్), గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్, టిఎస్ఆర్ టవర్స్ బి-1, 6-3-1090, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082వారిని సంప్రదించవచ్చును. టెలీ నెం.+91-40 23310330/4296/4284; లేదా ఇమెయిల్ వద్ద అనగా gplhyd@gayatri.co.in.

ఇ-ఓటింగ్ కలుపుకుని పోస్టల్ బ్యాలెట్లు పరిశీలన పూర్తయిన తరువాత చైర్మన్‌వారి పరిశీలనకు అతని రిపోర్టును దాఖలు చేస్తారు. ఇ-ఓటింగ్ కలుపుకుని పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు 24 జనవరి, 2017న చైర్మన్ గారిచే టిఎస్ఆర్ టవర్స్ బి-1, 6-3-1090, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082 వద్దగల కంపెనీ నమోదిత కార్యాలయం వద్ద ప్రకటించబడును. సదరు ఫలితాలు కంపెనీ నమోదిత కార్యాలయం వద్ద డిస్‌ప్లే చేస్తారు మరియు నేషనల్ స్టాక్ ఎక్స్‌ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మరియు కంపెనీ షేర్లు ఎచ్చట జాబితా చేయబడ్డ బిఎస్ఇ లిమిటెడ్‌లకు తెలియజేయబడును, వార్తాపత్రికలలో ప్రచురించబడును మరియు పరిశీలకుని రిపోర్టుతోపాటు కంపెనీ యొక్క వెబ్‌సైటుపై కూడా డిస్‌ప్లే చేయబడును అనగా www.gayatri.co.in ఇ-ఓటింగ్ కొరకు సభ్యుడు ఇష్టపడినట్లయితే అప్పుడు అతడు/ఆమె పోస్టల్ బ్యాలెట్ లేదా వైస్-వెర్సా ద్వారా ఓటు వేయరాదు. ఏమైనప్పటికీ సభ్యులు వారియొక్క ఓట్లు ఆ రెండు పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సందర్భంలో అప్పుడు ఇ-ఓటింగ్ ద్వారా ఓటింగ్‌ని అనుమతించును మరియు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేసిన ఓటింగ్‌ని చెల్లుబాటు కానిదిగా భావించబడును, ఏదైనా మొదటిసారిగా వేసిన ఓటు నిలబడదు.

దీనిని క్లారిపై చేయబడినది ఏమనగా షేరు హోల్డర్లచే పోస్టల్ బ్యాలెట్ లేదా ఇ-ఓటింగ్ ద్వారా ఓట్లు వేయవచ్చును మరియు పోస్టల్ బ్యాలెట్ లేదా ఇ-ఓటింగ్‌ల ద్వారా ఓట్లు వేయుటకు కోర్టు ఏర్పాటుచేసిన సమావేశపు హాజరు నుండి వారలని హక్కు లేకుండా చేయబడుదురు.

ఎటువంటి షేరు హోల్డర్లు అయినా పోస్టల్ బ్యాలెట్ లేదా ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయుటకు అతని హక్కుని వినియోగించుకున్న తరువాత కోర్టు ఏర్పాటుచేసిన సమావేశములో మరల ఓటు వేయుటకు ఆమోదించరు.

సం/-
తేది: 23 డిసెంబరు 2016 **మిస్టర్ టి.జనార్ధన్‌రెడ్డి,**
స్థలం: హైదరాబాద్ సమావేశము కొరకు నియమించబడిన చైర్మన్

తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు
హైదరాబాద్ వద్దగల న్యాయవిచారణ యొక్క ఉన్నత న్యాయస్థానం
(ప్రారంభిక న్యాయస్థాన పరిధి)
కంపెనీ అప్లికేషన్ నెం.1620 ఆఫ్ 2016
1956, కంపెనీల చట్టం విషయంలో (1 ఆఫ్ 1956)
మరియు
1956, కంపెనీల చట్టంలోని అధికరణలు 391 నుంచి 394 మరియు ఇతర వర్తించు ప్రొవిజన్లు మరియు 2013 కంపెనీల చట్టం విషయంలో
మరియు
గాయత్రి ప్రాజెక్ట్స్‌లిమిటెడ్ విషయంలో
(ట్రాన్సఫరీ/డీమెర్జ్‌డ్ కంపెనీ)
మరియు
గాయ త్రి ఇన్‌ఫ్రా వెంచర్స్ లిమిటెడ్ విషయంలో
(ట్రాన్స్‌ఫరర్ కంపెనీ)
మరియు
గాయత్రి డొమిసిల్ ప్రైవేట్ లిమిటెడ్
(రిజల్టింగ్ కంపెనీ)
మరియు
వారియొక్క సంబంధిత షేరు హోల్డర్ల విషయంలో.

మెస్సర్స్ గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్
1956, కంపెనీల చట్టంలోని ప్రొవిజన్ల కింద స్థాపించబడిన కంపెనీ, దానియొక్క నమోదిత కార్యాలయం టిఎస్ఆర్ టవర్స్, బి-1 6-3-1090, రాజ్‌భవన్‌రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ తెలంగాణ-500082, ఇండియా వద్ద కలిగియున్నది. దానియొక్క **కంపెనీ సెక్రటరీ శ్రీమతి ఐ.వి.లక్ష్మి గారిచే సంప్రదించబడింది.**

...దరఖాస్తుదారు/డీమెర్జ్‌డ్/ట్రాన్స్‌ఫరీ కంపెనీ

ఈక్విటీ షేర్ హోల్డర్లు మరియు సెక్యూర్డు క్రెడిటార్ల సమావేశాల ఏర్పాటు ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు హైదరాబాద్ వద్దగల న్యాయ విచారణ యొక్క గౌరవ ఉన్నత న్యాయస్థానము పై కంపెనీ అప్లికేషన్ నెం.1620 ఆఫ్ 2016లో చేసిన 5 డిసెంబర్, 2016 తేదీగల ఉత్తర్వు ద్వారా ఆ ఆదేశించినది ఏమనగా- గాయత్రి ప్రాజెక్ట్సు లిమిటెడ్ (''డీమెర్జ్‌డ్ కంపెనీ'' లేదా ''ట్రాన్స్‌ఫరీ కంపెనీ'' లేదా కంపెనీ దరఖాస్తుదారు) మరియు గాయత్రీ ఇన్‌ఫ్రా వెంచర్స్ లిమిటెడ్ (''ట్రాన్స్‌ఫరర్ కంపెనీ'') మరియు గాయత్రీ డొమిసిల్ ప్రైవేట్ లిమిటెడ్ (''రిజల్టింగ్ కంపెనీ'') మరియు వారియొక్క సంబంధిత షేరుహోల్డర్ల మధ్య ప్రతిపాదించిన కాంపొజిట్ పథకం ఏర్పాటు మార్పు(లు)తో లేదా లేకుండా, ఆమోదించుటకు, సరిపోతుంది అని భావించినట్లయితే, మరియు ఆమోదించు విషయం కొరకు సోమవారంనాడు అనగా 23వరోజు జనవరి 2017న వరుసక్రమంగా ఉ.గం. 10.00లకు మరియు మ.గం.12.30లకు FTAPCCI ఆడిటోరియం, ద ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీ, ఫెడరేషన్ హౌస్, 11-6-841, రెడ్ హిల్స్, పి.బి.నెం.14, హైదరాబాద్-500004 వద్ద దరఖాస్తుదారు/ డీమెర్జ్‌డ్ కంపెనీ యొక్క ఈక్విటీ షేర్ హోల్డర్లు మరియు సెక్యూర్డు క్రెడిటార్ల సమావేశాలు జరుగును ఆరోజున తేదీన, సమయంలో మరియు స్థలం వద్ద హాజరు కావలసినదిగా కోరడమైనది(''పథకం'').

1956 కంపెనీల చట్టంలోని అధికరణ 393 మరియు 2013, కంపెనీల చట్టంలోని అధికరణ 102 కింద వివరణతో కూడిన నివేదిక మరియు సదరు పథకం ప్రతులు మరియు ప్రతినిధుల ఫారంలు కంపెనీ దరఖాస్తుదారు నమోదిత కార్యాలయం వద్దలేదా దానియొక్క న్యాయవాదులైన శ్రీ వి.ఎస్.రాజు, వి.సత్యశివాజి మరియు శ్రీ వి.బి.రాజుల యొక్క కార్యాలయం వద్ద అనగా 106, ధనుంజయ టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 వద్ద ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా పొందవచ్చును.

సదరు సమావేశములో హాజరైన వ్యక్తులు స్వయంగా ఓటువేయవచ్చు లేదా ప్రతినిధి ద్వారా ఏర్పాటు చేయబడినవిధంగా అనగా నిర్ణీత నమూనాలో ప్రతినిధి, మీచే సంతకం చేయబడి, లేదా మీ అధీకృత ప్రతినిధులు మరియు కార్పొరేట్ బాడీ అయినసందర్భంలో ఆక్రెడిటార్, బోర్డు డైరెక్టర్ల తీర్మాన ధృవీకరించిన నకలు ప్రతి లేదా వారియొక్క గవర్నింగ్ బాడీ కంపెనీ దరఖాస్తుదారు నమోదిత కార్యాలయం వద్ద అనగా టిఎస్ఆర్ టవర్స్, బి-1, 6-3-1090, రాజ్‌భవన్‌రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ తెలంగాణ-500082 వద్ద సదరు సమావేశాలకు నలబయి ఎనిమిది (48) గంటలు ముందుగా దాఖలు చేయవలెను.

తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు హైదరాబాద్ వద్దగల న్యాయవిచారణ యొక్క గౌరవ ఉన్నత న్యాయస్థానంవారు ఈక్విటీ షేర్ హోల్డర్లు మరియు సెక్యూర్డు క్రెడిటార్ల సదరు సమావేశాల కొరకు చైర్మన్‌గా మిస్టర్ టి.జనార్ధన్‌రెడ్డి, న్యాయవాది, హైకోర్టు వారిని నియమించింది.

పథకం, సమావేశములో ఆమోదించబడినట్లయితే, గౌరవ ఉన్నత న్యాయస్థానం యొక్క తదనుగుణ ఆమోదానికి లోబడి మాత్రమే అమలు అవుతుంది.

సం/-
టి.జనార్ధన్‌రెడ్డి
**ఈక్విటీ షేర్‌హోల్డర్లు మరియు సెక్యూర్డు క్రెడిటార్